విద్యాభివృద్ధికి జగనన్న పెద్ద పీట


పులివెందుల : విద్యార్థులకు రాగి జావ పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్


ఎర్రగుంట్లలో రాగిజావను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి


పెద్దచెప్పలి : విద్యార్థులకు రాగిజావ అందిస్తున్న ఎంఈఓ జాఫర్ సాదిక్, ఎంపీపీ భారతి

పులివెందుల టౌన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టారని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పాత రమణప్ప సత్రండి పాఠశాల, అహోబిలాపురం ప్రభుత్వ మెయిన్ ఉన్నత పాఠశాలల్లో జగనన్న గోరు ముద్ద పథకంలో భాగంగా విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. సీఎం జగనన్న గోరు ముద్దలో భాగంగా ఇప్పటికే వారానికి 15 రకాల ఆహార పదార్థాలు ఇవ్వడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హ ఫీజ్, కౌన్సిలర్లు పార్నపల్లె కిశోర్, కొండ్రావు, కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

కమలాపురం : పెద్దచెప్పలిలో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రాగిజావను ఎంఈఓ జాఫర్ సాదిక్, ఎంపీపీ గండిభారతి విద్యార్థులకు అందజేశారు. అలాగే రాజుపాళెం స్కూల్‌లో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, డీసీసీబీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజుపాళెం సుబ్బారెడ్డి, సర్పంచ్ రాజారెడ్డి, నల్లింగాయపల్లె హైస్కూల్‌లో జడ్పీటీసీ సుమిత్రారాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ ప్రియాంకరెడ్డి, సర్పంచ్ హైమావతి, కమలాపురం పట్టణంలోని పలు పాఠశాలల్లో మున్సిపల్ చైర్మన్ మార్పురి మేరి, వైస్ చైర్మన్లు మహ్మద్ సాదిక్, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, కోఆప్షన్ సభ్యులు రాగిజావను పంపిణీ చేశారు.

వేంపల్లె : స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం హెడ్మాస్టర్ విజయకుమారి రాగిజావను పిల్లలకు పంపిణీ చేశారు. పాఠశాల కమిటీ చైర్మన్ గురుప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

సింహాద్రిపురం : మండల పరిధిలోని రావులకొలను ఉన్నత పాఠశాలలో మంగళవారం రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని ఎంఈఓ నారాయణరెడ్డి పరిశీలించి మాట్లాడారు.

కొండాపురం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు మంగళవారం మండల విద్యాశాఖ అధికారి ఎం.ఓబులేసు బడి పిల్లలకు రాగిజావ పంపిణీ చేశారు. తహసీల్దార్ శోభనబాబు, ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

చింతకొమ్మదిన్నె : మండలంలోని కొలుములపల్లె ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు రాగిజావను మండల ఉపాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి పంపిణీ చేశారు.

ఎర్రగుంట్ల : స్థానిక శ్రీరాములపేటలోని ప్రభుత్వ పాఠశాలలో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి మంగళవారం విద్యార్థులకు రాగిజావను పంపిణీ చేశారు.

పెండ్లిమర్రి : స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు రాగి జావను జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డిలు పంపిణీ చేశారు. సర్పంచ్ నాగమల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వల్లూరు : గంగాయపల్లె ఏపీ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు మంగళవారం రాగి జావను మండల విద్యా శాఖాధికారి లిల్లెమ్మ పంపిణీ చేశారు.

ముద్దనూరు : నల్లబల్లె పాఠశాలలో విద్యార్థులకు రాగిజావను మంగళవారం మండల విద్యాశాఖాధికారి విజయభాస్కర్‌రెడ్డి పంపిణీ చేశారు.

వీరపునాయునిపల్లె : మండలంలోని గంగిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రాగి జావను విద్యార్థులకు మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి పింపిణీ చేశారు. ఎస్.పాలగిరి పాఠశాలలో సర్పంచు వెంకటసుబ్బన్న, పాయసంపల్లె ప్రధానోపాధ్యాయుడు విద్యార్థులకు పంపిణీ చేశారు.

వేముల : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రాగి జావను సర్పంచ్ రామాంజనమ్మ పిల్లలకు పంపిణీ చేశారు.

చలానా కట్టించుకున్నారు... ఆన్‌లైన్‌లో పేరు మార్చలేదు

–బాధితుడు మహమ్మద్ ఆందోళన

కమలాపురం : తాను కొన్న ఇంటికి పన్ను రశీదులో ఆన్‌లైన్‌లో పేరు మార్చాలని ఎన్ని రోజులు తిరుగుతున్నా నగర పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానిక బీడీ కాలనీకి చెందిన మహమ్మద్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. మంగళవారం ఆయన విలేకరుల ఎదుట తన గోడును వెలిబుచ్చాడు. 2016లో బీడీ కాలనీలో షబానా అనే మహిళకు చెందిన ఇల్లు మహ్మద్ కొనుగోలు చేశాడు. అయితే పన్ను రశీదులో తన పేరు మార్చడానికి 2020లో నగర పంచాయితీ సిబ్బంది తన వద్ద రూ.7500 నగదు తీసుకుని మాన్యువల్ రశీదులు ఇచ్చారని, ఆన్‌లైన్‌లో తన పేరు మార్చాలని పలు మార్లు విన్నవించినా తిరిగి చలానా కట్టాలని చెబుతున్నారన్నారు. గతంలో పని చేసిన సిబ్బందికి ఫోన్ చేస్తే తనకు సంబంధం లేదంటున్నాడని, తనకు న్యాయం చేయాలని బాధితుడు మహ్మద్ కోరుతున్నాడు. నగర కమిషనర్ రాజశేఖర్‌ను వివరణ కోరగా గతంలో అతను చలానా కట్టి ఎవరికి ఇచ్చాడో తెలియదని, తాము మాత్రం చలానా కట్టగానే ప్రోసిడీంగ్స్ ఇస్తున్నామని, అవి ఉంటే ఆన్‌లైన్‌లో పేరు మారుస్తామని వివరించారు.

నీటి పొదుపుతోనే మానవ పురోగతి

వేంపల్లె : నీటి పొదుపుతోనే మానవ పురోగతికి స్థిరీకరణ చేయవచ్చునని కళాశాల ప్రిన్సిపాల్ యోగాంజనేయులు తెలిపారు. మంగళవారం స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్–1, ఎన్‌వైకే ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి మాట్లాడారు. నీటి యొక్క విలువను సంరక్షణ పద్ధతులను వివరించారు. పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీగా వెళ్లి మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు.

వృద్ధులకు అన్నదానం

జమ్మలమడుగు : పట్టణంలోని గాయత్రి వృద్ధాశ్రమంలో మంగళవారం మాజీ మంత్రి పొన్నపురెడ్డి శివారెడ్డి తనయుడు పొన్నపురెడ్డి సోమశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని వృద్ధులకు ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి అన్నదానం నిర్వహించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పులివెందుల టౌన్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న నూతన భవనాన్ని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డిలతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. మున్సిపల్ కార్యాలయ పరిసరాలలో పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ సుభాష్ చంద్రబోస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీధర్, టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్‌కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మృతుల ఓట్లను తొలగించండి

లింగాల : మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఓటర్ల జాబితాల్లో మృతుల ఓట్లను తొలగించాలని తహసీల్దార్ శేషారెడ్డి వీఆర్‌ఓలకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం రెవెన్యూ కార్యాలయంలో వీఆర్‌ఓలతో సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. గ్రామాల్లో బీఎల్‌ఓల సహాయ సహకారాలతో ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు చేయాలన్నారు.

పులివెందులలో పండుగ శోభ



పులివెందుల టౌన్ : తెలుగు సంవత్సరాది తొలి తెలుగు పండుగ ఉగాదిని ఘనంగా జరుపుకునేందుకు మంగళవారం పండుగ సరుకుల కోసం గ్రామాలనుంచి ప్రజలు పట్టణానికి బారులు తీరారు. దీంతో బస్సులు ప్రయాణికులతో కిటకిటలాడగా, పులివెందులలో ఎక్కడ చూసినా షాపులు వినియోగదారులతో కిటకిటలాడాయి. ప్రధానంగా పూల అంగళ్లు, మెయిన్‌బజార్ ప్రాంతంతోపాటు పాత బస్టాండు సర్కిళ్ల వద్ద జనాలు సందడి కనిపించింది. బంతిపూలు కిలో రూ.100 నుంచి ఆపైన అమ్మారు. ట్రాఫిక్ పోలీసులు ఎక్కడ ఇబ్బంది లేకుండా పర్యవేక్షించారు.

రైతులకు న్యాయం చేస్తాం


మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

పెద్దముడియం : మూడు రోజుల క్రితం కురిసిన వడగండ్ల వర్షానికి పంటల ను కోల్పోయి న ప్రతి రైతుకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మండలంలోని సుద్దపల్లె గ్రామ పొలాల్లో దెబ్బతిన్న మిరప, కంది, నూగు, మొక్కజొన్న పంటలను అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం అక్కడ నుంచి జిల్లా వ్యవసాయ అధికారి తో ఫోన్‌లో మాట్లాడి రైతుల సమస్యను తెలియజేశారు. అక్కడే ఉన్న ఎమ్మార్వో, వ్యవసాయ అధికారి, ఉద్యానశాఖ అధికారులతో మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ పి.వి.రమణారెడ్డి, మండల కన్వీనర్ చవ్వా కృష్ణారెడ్డి, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సినిమా షూటింగ్ సందడి

పులివెందుల టౌన్ : పట్టణంలోని స్థానిక శ్రీరంగనాథస్వామి ఆలయంలో మంగళవారం సినిమా షూటింగ్ సందడి నెలకొంది. గౌతమ్‌రెడ్డి దర్శకత్వంలో నూతన తెలుగు సినిమా షూటింగ్ నిర్వహించారు. హీరో చంద్రహాస్, హీరోయిన్ అంకిత, విలన్ నాగ మహేష్ పాత్రలతో షూటింగ్ జరిగింది. ఆలయంలో అమ్మవారికి బోనాలు సమర్పించే సన్నివేశాన్ని చిత్రీకరించారు. ఈ సందర్భంగా సినిమా డైరెక్టర్ గౌతమ్‌రెడ్డి, నిర్మాతలు రాజేంద్ర, శ్రీనివాసరెడ్డిలు మాట్లాడుతూ మంచి ప్రేమ కథ చిత్రాన్ని రూపుదిద్దుకుంటున్న సినిమా షూటింగ్ చేయడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో కెమెరామేన్ శివారెడ్డి, చిత్ర షూటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కొండగంగమ్మ తిరునాల


అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే దంపతులు

పెండ్లిమర్రి : కొండగంగమ్మ తిరునాల మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి మంగళవారం రాత్రి ఎమ్మెల్యే దంపతులు పి.రవీంద్రనాథ్‌రెడ్డి, అరుణమ్మలు పట్టు వస్త్రాలు సమర్పించారు. ముందుగా ఎమ్మెల్యే దంపతులను సర్పంచ్ రామమోహన్‌రెడ్డి ఆలయ మర్యాలదలతో ఘన స్వాగతము పలికారు.ఆగ్రో కార్పొరేషన్ డైరెక్టర్ చావలి శివ, వైఎస్సార్‌సీపీ నాయకులు రవి, మాజీ సర్పంచ్ వెంకటన్నలు పాల్గొన్నారు.
అలాగే మండలంలోని చెన్నంరాజుపల్లె గ్రామంలో జాతర సందర్భంగా మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులు రామమోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన విందుకు డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజద్‌బాషా, ఎమ్మెల్యేలు పి.రవీంద్రనాథ్‌రెడ్డి, ఎం.సుధీర్‌రెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, సీకేదిన్నె జెడ్పీటీసీ నరేన్‌రామాంజులరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డి తదితరులు హాజరైయ్యారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ఎర్రగుంట్ల : పట్టణ పరిధిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం 13 మంది లబ్ధిదారులకు రూ.17.65,000ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డిలు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి ఎం.సురేంద్రనాథ్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు డి.సూర్యనారాయణరెడ్డి, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ముందస్తు ఉగాది సంబరాలు


నృత్య ప్రదర్శనలలో చిన్నారులు

వేంపల్లె : స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ముందస్తు ఉగాది సంబరాలు మంగళవారం నిర్వహించారు. చిన్నారుల నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేంపల్లెకు నూతన పీహెచ్‌సీ మంజూరు

వేంపల్లె : పట్టణంలో కొత్తగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరైనట్లు ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు వేంపల్లె జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాతూ కడప జిల్లాకు అదనంగా వేంపల్లె, పోరుమామిళ్ల మండలాలకు కొత్తగా రెండు పీహెచ్‌సీలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మండలంలోని తాళ్లపల్లెలో ఒక పీహెచ్‌సీ ఉండగా.. అదనంగా మరో పీహెచ్‌సీ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.